## క్లుప్తంగా

### ప్రభుత్వ భవనాల నిర్మాణానికి స్థలాల పరిశీలన



మండవల్లి: ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆదేశాల మేరకు ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), ఎంపీడీఓ కె.మల్లీశ్వరి స్థానిక సెంటర్‌లో ప్రస్తుత పోలీస్‌స్టేషన్ ఎదురుగా, పోలీస్‌స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయ భవనాల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్‌ఐ టి.రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### కరాటేలో విద్యార్థుల ప్రతిభ



గుడివాడరూరల్: స్థానిక రాఘవేంద్రనగర్‌లోని శ్రీసాయి షైనింగ్‌స్టార్ స్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లింగమనేని స్రవంతి తెలిపారు. పాఠశాలలో బ్లాక్ బెల్ట్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు కరాటే పోటీల్లో బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో ముగ్గురు విద్యార్థులకు ఆరెంజ్ బెల్ట్‌లు, ఏడుగురు విద్యార్థులకు ఎల్లో బెల్ట్‌లు సాధించారన్నారు. పాఠశాల కరాటే కోచ్ వీవీఎస్ రామకృష్ణను, విద్యార్థులను అభినందించారు. పాఠశాల యాజమాన్యం లింగమనేని జగదీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వైభవంగా కల్యాణోత్సవం



వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీ అలివేలు మంగా సమేత శ్రీవెంకటేశ్వర స్వామి శత జయంతి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం అర్ధరాత్రి స్వామి వార్ల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయం నిర్మించిన 100 సంవత్సరాలు పూర్తి కావటంతో వెంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో కోలాటం, భక్తి గీతాల ఆలప వంటి సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఉంటున్న గ్రామస్తులు భారీగా తరలివచ్చి స్వామి కల్యాణోత్సవం తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. 3 వేల మందికి అన్నసమారాధనను నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేత వీరపనేని శ్రీనివాస రామానుజం(నాని) పీఏసీఎస్ బ్యాంక్ అధ్యక్షుడు పల్లా అరవింద్, మాజీ సర్పంచ్ ఎలిసి డేవిడ్ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

కురుమద్దాలి(పామర్రు): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ గోత్రు విజయభారతి తెలిపారు. మండల పరిధి కురుమద్దాలి గ్రామంలో ఉపాధి పనులను ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కచ్చితమైన కొలతలతో నిబద్ధతగా పనులు చేయించాలని చెప్పారు. గ్రామంలోని పంట బోదెల పనులు, కాలువ పనులు నిర్వహించి రానున్న ఖరీఫ్ సీజన్‌లో సాగుకు నీరు సక్రమంగా అందించేలా కాలువ తవ్వ పనులు చేపట్టాలన్నారు. రానున్న వేసవిలో ఉపాధి కూలీలకు ఎండ నుంచి ఉపశమనం కలిగించేందుకు టెంట్లు ఏర్పాటు చేయటం, తాగునీరు, మజ్జిగ అందజేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ పొలు రాజు, టెన్నికల్ అసిస్టెంట్ శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ మేరీ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### త్వరితగతిన సర్వే రాళ్లు ఏర్పాటు చేయాలి

పామర్రు: రీ సర్వే పనులు పూర్తి అయిన ప్రాంతాల్లో సర్వే రాళ్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని పామర్రు తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. 120 ఏళ్ల నాటి సర్వే రికార్డులు ఆధారంగానే ఇప్పటికీ భూ సర్వే పనులు జరగడంతో ఎన్నో అవక తవకలు చోటు చేసుకుంటున్నాయన్నారు. దీనిని గ్రహించిన ప్రభుత్వం సమగ్ర భూ సర్వేలను నిర్వహి స్తోందని చెప్పారు. అత్యాధునికి టెక్నా లజీ సహాయంతో సర్వే చేపడుతున్నారన్నారు.

**రీ సర్వే పూర్తి చేయాలి..**

భూముల రీ సర్వే కోసం అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతోందని తహసీల్దార్ తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న సర్వే నంబర్ల స్థానంలో ల్యాండ్ పార్సిల్ నంబరు వస్తుందని తెలిపారు. అలాగే 14 అంకెలతో కూడిన గుర్తింపు కార్డును భూమికి కేటాయిస్తామన్నారు. మండల పరిధిలో రీ సర్వే పనులు పూర్తయిన 9 గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన సర్వే రాళ్లను పాతిస్తున్నామని చెప్పారు. మండల పరిధిలో ఇంకా రీ సర్వే పనులు పూర్తికాని పామర్రు, పెదమద్దాలి, పసుమర్రు, కురుమద్దాలి గ్రామాల్లో తక్షణమే రీ సర్వే పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆర్ఐ సునీల్, రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# శరవేగంగా సచివాలయ భవన నిర్మాణాలు

- గుడివాడ నియోజకవర్గంలో రూ.15.20 కోట్లు మంజూరు
- 16 సచివాలయ భవనాల నిర్మాణాలు పూర్తి
- గ్రామస్థాయిలోనే అందనున్న పౌర సేవలు



గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామ సచివాలయ భవనం



నిర్మాణంలో ఉన్న జనార్దనపురం గ్రామ సచివాలయ భవనం

గుడివాడరూరల్: పౌర సేవలను గ్రామస్థాయిలోనే ప్రజలకు సులువుగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాల వ్యవస్థ వలన ప్రజలకు మేలు చేకూరుతుంది. అన్ని రకాల ప్రభుత్వ సేవలను ప్రజలకు గ్రామస్థాయిలో అందించే సచివాలయాల సొంత భవనాలు సమకూరుతున్నాయి.

**అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నాని ప్రత్యేక శ్రద్ధ**

గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా 38 సచివాలయ భవనాల నిర్మాణాలకు ఒక్కో సచివాలయ నిర్మాణానికి రూ.40 లక్షల చొప్పున ప్రభుత్వం రూ.15.20 కోట్లు మంజూరు చేసింది. భవన నిర్మాణాలు సైతం శరవేగంగా జరుగుతున్నాయి. భవనాల నిర్మాణ విషయంలో నాణ్యతా ప్రమాణాల్లో రాజీలేకుండా చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడంతో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సైతం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అధికారులతో సచివాలయ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడంతో భవన నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో జరుగుతున్నాయి. గత ప్రభుత్వాల హయాంలో ప్రజలు పౌర సేవలు పొందాలంటే గ్రామాల నుంచి మండల కేంద్రాలకు వెళ్లి అధికారుల కోసం పడిగాపులు కాయాల్సి వచ్చేది. ముఖ్యంగా నిరుపేద ప్రజలకు పౌర సేవలు అందని ద్రాక్షలా మారాయి. అధికారులు సైతం ఎప్పుడు వచ్చి ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి ఉండేది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామస్థాయిలో ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందే అన్ని సేవలు ఒకచోటే చేకూరే విధంగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. సచివాలయాల ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. అధికారులందరూ సచివాలయాల్లోనే అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో పౌర సేవలు ప్రజలకు సులువయ్యాయి.

**సచివాలయాలకు సొంత భవనాలు..**

సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టిన తర్వాత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోనే గ్రామ కార్యదర్శి నేతృత్వంలో సిబ్బంది పని చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేశారు. పంచాయతీ పాత భవనాలు ఇరుకుగా మారడంతో ఉద్యోగులకు, పౌర సేవలకు వచ్చే ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలకు సొంత భవనాలను ఏర్పాటు చేసి సిబ్బందికి ఫర్నీచర్‌ను సైతం సమకూర్చే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే సచివాలయ భవనాలకు ఒక్కో భవన నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేశారు.

**రూ.కోట్లలో నిధులు విడుదల**

గుడివాడ నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాలైన గుడివాడకు 9, నందివాడకు 12, గుడ్లవల్లేరుకు 17 వెరసి 38 సచివాలయాల భవనాలకు నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్లు, అధికారులు భవన నిర్మాణాలను శరవేగంగా చేపడుతున్నారు. గుడివాడ మండలంలోని మోటూరు, దొండపాడు, బిళ్లపాడు, మల్లాయపాలెం-2, లింగవరం, కల్వపూడి అగ్రహారం గ్రామాల్లో సచివాలయ భవన నిర్మాణాలు పూర్తయ్యి ప్రారంభమయ్యాయి. చౌటపల్లి, రామనపూడి, శేరీగొల్వేపల్లి సచివాలయ భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. అదే విధంగా నందివాడ మండలంలో ఇలపర్రు, నందివాడ, పెదలింగాల, తుమ్మలపల్లి, తమిరిశ గ్రామాల్లో భవన నిర్మాణాలు పూర్తి కాగా అనమనపూడి, జనార్దనపురం, కుదరవల్లి, రుద్రపాక గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్నాయి. అరిపిరాల, పుట్టగుంట, పోలుకొండ గ్రామాల్లో స్థల సేకరణ సమస్యల కారణంగా భవన నిర్మాణాలు ప్రారంభానికి నోచుకోలేదు. ఈ గ్రామాల్లో సైతం త్వరితగతిన భవన నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గుడ్లవల్లేరు మండలంలో అంగలూరు, చంద్రాల, గుడ్లవల్లేరు-2, పురిటిపాడు, వడ్లమన్నాడు గ్రామాల్లో భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. డోకిపర్రు-1,డోకిపర్రు-2, గుడ్లవల్లేరు-1,కౌతవరం-1,కౌతవరం-2, పెంజంద్ర, శేరీదగ్గుమిల్లి, శేరీకల్వపూడి, వెణుతురుమిల్లి గ్రామాల్లో భవన నిర్మాణాలు నిర్మాణ దశలో ఉన్నాయి. వేమవరం, విన్నకోట,కూరాడ గ్రామాల్లో భవన నిర్మాణ పనులు ప్రారంభానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. కాగా భవన నిర్మాణాలు పూర్తయిన వాటికి ఇప్పటికే రూ.6.60 కోట్లు బిల్లులను ప్రభుత్వం చెల్లించింది. కేవలం రూ.58 లక్షలు మాత్రమే మంజూరు కావాల్సి ఉంది.

**నాణ్యతా ప్రమాణాలతో పనులు..**



గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న సచివాలయ నూతన భవనాల నిర్మాణ విషయంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నాం. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ కావడంతో కాంట్రాక్టర్లు సైతం సహకరించి రాజీ లేకుండా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే రెండు వంతుల పనులు పూర్తయ్యాయి. మిగతా భవన నిర్మాణాలను శరవేగంగా జరిగే చర్యలు చేపడతాం.

– హరనాథ్‌బాబు, పంచాయతీరాజ్ డీఈ

**సచివాలయాల్లోనే అన్ని సేవలు..**



సచివాలయాలు ఏర్పాటు అయిన తర్వాత గ్రామాల్లోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. గతంలో ఏ పని కావాలన్నా మండల కేంద్రాలకు వెళ్లి కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయాల్లోనే అన్ని రకాల సేవలు అందుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.

–చింతాడ నాగూర్, ఎల్.ఎన్‌పురం, నందివాడ మండలం.

### తక్షణమే చెరువులను నీటితో నింపాలి



గుడివాడటౌన్ (నందివాడ): నందివాడ మండలంలోని దోసపాడు చానల్ పరివాహక ప్రాంతంలోని అన్ని గ్రామాల్లోని మంచినీటి చెరువులను తక్షణమే నీటితో పూర్తిగా నింపాలని నీటి సరఫరా శాఖ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సూర్యభరత్ తెలిపారు. మంగళవారం ఆయన ఏఈ పవన్‌కుమార్‌తో కలిసి గ్రామాల్లో చెరువులు నింపే ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటికే దిగువ ప్రాంతాలతో సహా అన్ని చెరువుల్లో 70 శాతం పైబడి నింపామన్నారు. నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న తూడు తొలగింపునకు ప్రొక్లెయిన్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రధాన కాల్వ నుంచి చెరువులకు వచ్చే చిన్న కాల్వల్లో తూడు, ఇతర అడ్డంకులు తొలగిస్తామన్నారు. ప్రధాన కాల్వ నుంచి పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసిన నేపథ్యంలో నీటి అవసరాలకు సరిపడా చెరువులు నింపాలని గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లను కోరారు. నీటి పారుదల శాఖ ఉద్యోగి శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.

### హెచ్‌ఎం, ఇంగ్లిష్ టీచర్ సస్పెన్షన్

పామర్రు: మండల పరిధి జమీగొల్వేపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎఫ్ఏసీ హెచ్‌ఎం వాకా చిన సత్యనారాయణ, ఇంగ్లిష టీచర్ ఎం.నర్సమాంబలను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా నుంచి మంగళవారం ఆదేశాలు అందాయని పామర్రు ఎంఈఓ పి.విజయలక్ష్మి తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఎంఈఓ మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మికంగా జమీగొల్వేపల్లి హైస్కూల్‌ను పరిశీలించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ అడిగిన ప్రశ్నలకు హెచ్‌ఎం, ఇంగ్లిష ఉపాధ్యాయుని తగు విధమైన సమాధానాలు చెప్పని కారణంగా ఈ సస్పెన్షన్ ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు.

# మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



వీరంకిలాకులో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు(పమిడిముక్కల): మహిళా అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలం వీరంకిలాకు సెంటర్ సినిమా హాల్ కల్యాణ మండపంలో మండలంలోని డ్వాక్రా సంఘాలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మహిళలకు చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ.. పేదలు సంతోషంగా ఉండటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన అందిస్తోందన్నారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం విడతల వారీగా ఆసరా నగదును అక్కచెల్లెమ్మల బ్యాంక్ ఖాతాల్లో సొమ్ము జమ చేస్తూ వారికి అండగా ఉంటున్నామని చెప్పారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మండలంలోని 1,102 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.10.71 కోట్లు విడుదల చేశామన్నారు. పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తుంటే కొన్ని పత్రికలు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని విష ప్రచారం చేస్తున్నాయని దుయ్యబెట్టారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్న కాలంలో వైఎస్సార్ సీపీ విజయ ఢంకా మోగించటం ఖాయమన్నారు. ప్రజలు అందరూ వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

**రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం**

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కైలే తెలిపారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించి వారి ఆర్థిక పురోభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందన్నారు. కుల మత ప్రాంత పార్టీ అని బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నామన్నారు. రానున్న కాలంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని ప్రజలు అందరూ కోరుకుంటున్నారని చెప్పారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, ఐకేపీ ఏసీ డీటీ సుందరరావు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గుంజల సీతారామయ్య, ఎంఎస్ ప్రెసిడెంట్ పి.సుధారాణి, ఏపీఎం జి.కృష్ణంరాజు, రెడ్డిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంభపు రాంబాబు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ ప్రవీణ్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, మండల సచివాలయ కన్వీనర్ పరసా జగన్, ఎంపీటీసీ గురువిందపల్లి వంశీ, నాయకులు యేనుగ మస్తాన్‌రావు, మారపాక మహేష్, పోతూరి చంద్రపాల్, కొణతం శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల ముంగిటకు ప్రభుత్వ సేవలు

కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్



కోరుకొల్లులో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు(కలిదిండి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సేవలను గ్రామ ప్రజల ముంగిటకు తీసుకొచ్చారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) తెలిపారు. కోరుకొల్లు పంచాయతీ శివారు చైతన్యపురంలో 199వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. ముందుగా గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన కోరుకొల్లు-2 సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మూడున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన కుటుంబాలకు సంక్షేమ వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డ్రెయిన్లు, అదనపు విద్యుత్ స్తంభాలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, వైస్ చైర్మన్ పాము రవికుమార్, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, ఉప సర్పంచ్ చన్నంశెట్టి నాగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు చెన్నంశెట్టి శిరీష, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గృహ సారథులు, పంచాయతీరాజ్ డీఈఈ సురేష్, ఎస్ఐ మణికుమార్, ఈఓపీఆర్డీ శ్రావణ్ కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే

ముదినేపల్లి రూరల్: పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొరగుంటపాలెం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాల పురోగతిని మంగళవారం పరిశీలించారు. ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేందుకు ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణాల్లో ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని, సత్వరమే పరిష్కరించి నిర్మాణాలకు సహకరిస్తానని తెలిపారు.

# పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే

నిడుమోలు(మొవ్వ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల పక్షపాతిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం నిడుమోలు గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లేశ్వరంలో ఎమ్మెల్యే కైలే మంగళవారం పార్టీ నాయకులు, అధికారులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ముందుగా గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించటానికి, ప్రజలకు సేవ చేసేందుకు ప్రభుత్వం యంత్రాంగం, అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ కొమరగిరి అంజలి, వైస్ ఎంపీపీ డొక్కు వెంకటేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీఓ జి.సుధాప్రవీణ్, గ్రామ సచివాలయ కన్వీనర్ గొరిపర్తి వెంకటేశ్వరరావు, షేక్ బేగం, పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టి రామకృష్ణ, నాయకులు చిన్నం రత్నాబాయి, నిరంజనరావు వరిగంజి, బట్టు రాంబాబు, నాగనబోయిన సునీల్, కాకుమాని శ్రీలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పంచలోహ విగ్రహం అందజేత



పామర్రు: ఉండ్రపూడి - పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయానికి భక్తులు పంచలోహాల విగ్రహాన్ని బహూకరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.సత్యవతి తెలిపారు. స్థానిక ఆలయంలో మంగళవారం విగ్రహాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈఓ మాట్లాడుతూ.. గుడివాడ వాస్తవ్యులు శొంఠి శ్రీనివాసరావు దేవస్థానానికి పంచలోహాలతో తయారు చేసిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని అందజేశారన్నారు. తొలుత ఆ విగ్రహాన్ని ఆలయ అర్చకులు పంచామృతాలతో ప్రత్యేకంగా అభిషేకాలను చేశారు. అనంతరం దాత శ్రీనివాసరావు విగ్రహాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మట్టా పూర్ణచంద్రరావుకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు డీడీ ప్రసాద్, ఆలయ అర్చకులు అగ్నిహోత్రం రామాచార్యులు, ఆలయ సిబ్బంది శేఖర్, కళ్యాణి పాల్గొన్నారు.

# గృహ సారథులు చురుగ్గా వ్యవహరించాలి



అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న శశిభూషణ్

గుడివాడటౌన్: ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఏ మేరకు చేరాయి, ఎంత లబ్ధి చేకూరింది అనే విషయాలను గృహ సారథులు చురుగ్గా వ్యవహరిస్తూ, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ తెలిపారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గుడివాడ రూరల్ మండలం, నందివాడలోని వైఎస్సార్‌సీపీ నాయకులు దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి నివాసంలో నందివాడ మండల గృహ సారథుల అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు.

**7 నుంచి ఇంటింటికీ వెళ్లాలి..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుంచి గృహ సారథులు తమ బాధ్యతలను నిర్వహించడం ప్రారంభించాలన్నారు. ప్రతి రోజు కనీసం 10 గృహాల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రతి ఇంట వారు పొందిన లబ్ధి వివరాలు వివరించి వారు అంగీకరిస్తే వారి గృహాల తలుపులపై మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్ అంటించాలన్నారు. వారు ఇష్టపడితే వారి సెల్ ఫోన్‌పై కూడా చిన్న స్టిక్కర్ అంటించాలన్నారు. ఈ స్టిక్కర్ అంటించే విషయంలో ఎవరినీ బలవంతం పెట్టడం గాని వాదులాడటం గాని చేయవద్దని పూర్తి అంగీకారం ఉంటేనే అంటించాలని సూచించారు. గుడివాడ రూరల్ మండల సమావేశంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం.రవి, నందివాడ అవగాహనా సదస్సులో నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, నాయకులు కె.కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ‘మిషన్ వాత్సల్య’కు దరఖాస్తుల స్వీకరణ



విద్యార్థుల స్కిల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ మల్లీశ్వరి

మండవల్లి/ముదినేపల్లిరూరల్: మిషన్ వాత్సల్య పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కె.మల్లీశ్వరి కోరారు. మండవల్లి ప్రాథమిక పాఠశాల-1ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మిషన్ వాత్సల్య ఐసీపీఎస్ స్కీమ్‌కు సంబంధించి కుటుంబంలో తల్లి గానీ, తండ్రి గానీ, లేక తల్లిదండ్రులు ఇద్దరూ మరణించిన వారి పిల్లలు ఈ పథకం పొందటానికి అర్హులని ఎంపీడీఓ మల్లీశ్వరి చెప్పారు. వీరికి 0–18 ఏళ్ల వయస్సు ఉండాలన్నారు. వీరికి నెలకు రూ.4 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని చెప్పారు. దరఖాస్తులు అంగన్‌వాడీ కేంద్రాలలో, సచివాలయంలో పనిచేసే మహిళా సంరక్షణ కార్యదర్శి వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. పిల్లలకు సంబంధించిన జనన, మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్‌లు, బియ్యం కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, స్టడీ సర్టిఫికేట్, జాయింట్ బ్యాంక్ ఎకౌంట్ పాస్‌బుక్ మొదటి పేజీ అందజేయాలని తెలిపారు. అంతకుముందు ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, టాయిలెట్ల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల రీడింగ్, రైటింగ్ స్కిల్స్‌ను పరిశీలించి అభినందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.నాగమల్లీశ్వరి, హెచ్‌ఎం సీహెచ్ దేవకుమారి పాల్గొన్నారు.

## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

కురుమద్దాలి(పామర్రు): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ గోత్రు విజయభారతి తెలిపారు. మండల పరిధి కురుమద్దాలి గ్రామంలో ఉపాధి పనులను ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కచ్చితమైన కొలతలతో నిబద్ధతగా పనులు చేయించాలని చెప్పారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో సాగుకు నీరు సక్రమంగా అందించేలా కాలువ తవ్వ పనులు చేపట్టాలన్నారు. రానున్న వేసవిలో ఉపాధి కూలీలకు ఎండ నుంచి ఉపశమనం కలిగించేందుకు టెంట్లు ఏర్పాటు చేయటం, తాగునీరు, మజ్జిగ అందజేయాలని చెప్పారు. ఏపీఓ పొలు రాజు, టెన్నికల్ అసిస్టెంట్ శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ మేరీ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పెరటి తోటల సాగుపై అవగాహన

కైకలూరు(కలిదిండి): పెరటితోటల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ సీఆర్పీ గౌతమ్‌కుమార్ చెప్పారు. సానారుద్రవరం గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు ప్రకృతి వ్యవసా యంలో భాగంగా పెరటి తోటల పెంపకంపై మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం పెరటి తోటల విత్తనాలను పంపిణీ చేశారు. ముదినేపల్లి మండల సీఆర్పీ నారాయణ, ఐసీఆర్పీలు గంగాభవాని, నాగలక్ష్మి పాల్గొన్నారు.